రషీద్ భార్య ఆసియా బేగంకు ఆర్థిక సాయం అందజేత



మృతుడు అబ్దుల్ సమద్ తండ్రి నసీముద్దీన్‌కు ఆర్థిక సాయం..

మృతుల కుటుంబాలకు ప్రభుత్వ సాయం

మాదాపూర్, మే 29: హఫీజ్‌పేటలోని సాయినగర్, యూత్ కాలనీలో భారీ ఈదురు గాలులు, వర్షం కారణంగా ఈ నెల 26న బాల్కనీ గోడ, రేకుల ఇండ్లు కూలిపోయిన వేర్వేరు ఘటనల్లో ఇద్దరు మృతి చెందగా.. వారి కుటుంబాలకు ప్రభుత్వం బుధవారం ఆర్థిక సాయం అందజేసింది. రెండు రోజుల కిందట బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు, స్థానిక ఎమ్మెల్యే అరికపూడి గాంధీ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కలిసి ఘటనా స్థలాన్ని సందర్శించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం బాధిత కుటుంబాలకు రూ.10 లక్షల ఆర్థిక సాయం చేయాలని డిమాండ్ చేశారు. స్పందించిన ప్రభుత్వం బుధవారం బాధిత రెండు కుటుంబాలకు నాలుగు లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సాయాన్ని అందజేసింది. ఈ సాయాన్ని తాసీల్దార్ వెంకారెడ్డి ఆదేశాల మేరకు ఆర్ఐ శ్రీను బాధిత కుటుంబాలకు చెక్కు రూపంలో అందజేశారు.

బాలికతో అసభ్య ప్రవర్తన..

కాచిగూడ, మే 29: వెంకటాద్రి రైల్లో బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిని కాచిగూడ రైల్వే పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. ఇన్స్పెక్టర్ ఎల్లప్ప కథనం ప్రకారం.. కడప జిల్లా కోడూరు ప్రాంతానికి చెందిన ప్రతాప్ (41) వెంకటాద్రి రైల్లోని ఎస్-3 బోగీలో కాచిగూడకు వస్తుండగా.. అదే బోగీలో ప్రయాణిస్తున్న నల్లకుంట ప్రాంతానికి చెందిన 15 ఏండ్ల బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. దీంతో బాలిక ఫిర్యాదు చేసింది. బాలిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న రైల్వే పోలీసులు బుధవారం ప్రతాప్‌ను అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు హెడ్ కానిస్టేబుల్ బీజీ ప్రసాద్‌రావు తెలిపారు.

కట్టుకున్నోడి కిరాతకం..

పాలు విరిగాయని ప్రాణాలు పోయేలా చిత్రహింస

ఒళ్లంతా వాతలు తేలేలా దెబ్బలు

అదనపు కట్నం కోసం వేధింపులు

మూడ్రోజులపాటు నిర్బంధం.. నరకం

అపస్మారకస్థితిలో అబల.. దవాఖానకు తరలింపు

మధురానగర్ పీఎస్‌లో కేసు నమోదు

వెంగళరావునగర్, మే 29: కట్టుకున్న భర్తే కిరాతకుడిగా మారాడు. పొయ్యిపై వేడి చేసిన పాలు విరిగాయన్న నెపంతో అత్తింటి వారు ఆ అబలపై తమ ప్రతాపం చూపారు. అదనపు కట్నం తెమ్మంటూ రాచి రంపాన పెట్టారు. ఒళ్లంతా వాతలు తేలేలా మెటల్ పైపుతో మూడ్రోజుల పాటు కొట్టి నరకం చూపారు. ఈ అమానవీయమైన ఘటన మధురానగర్ పోలీసు స్టేషన్ పరిధిలోని ఎల్లారెడ్డిగూడలో జరిగింది. పోలీసులు, బాధితుల కథనం ప్రకారం.. సనత్‌నగర్ అల్లాఉద్దీన్ కోఠికి చెందిన హీనా బేగం(28) వివాహం నాలుగేళ్ల కిందట ఎల్లారెడ్డిగూడకు చెందిన కారు డ్రైవర్ అక్మల్ హుస్సేన్(42)తో పెద్దల సమక్షంలో జరిగింది. కట్నకానుకల కింద రూ.2 లక్షల నగదు, నాలుగున్నర తులాల బంగారం, ఇతర లాంచనాలు ఇచ్చి ఘనంగా పెండ్లి చేశారు. అప్పటికే అక్మల్ హుస్సేన్‌కు మొదట పెండ్లి అయిన విషయాన్ని దాచిపెట్టారు. తర్వాత బేగంకు తెలిసినా సర్దుకుని కాపురం చేయసాగింది. కొన్నేళ్ల పాటు వీరి కాపురం సజావుగానే సాగడంతో ఓ కుమారుడు, కుమార్తె జన్మించారు. పెండ్లి అయినప్పటి నుంచి భర్త అక్మల్ హుస్సేన్, అత్త అఫ్రోజ్ బేగం, ఆడపడుచు సోని, మరుదులు తబ్రేజ్, అయ్యూబ్ కలిసి హీనాను శారీరకంగా, మానసికంగా హింసించారు. పుట్టింటి నుంచి అదనపు కట్నం తేవాలని ఆమెను చీటికిమాటికి కొట్టారు. కూతురు కాపురం బాగు పడుతుందన్న ఆశతో అప్పు చేసి రూ.2.50 లక్షలు వరకు అత్తింటి వారికి ముట్టజెప్పారు. అయినా అత్తింటి వారి వేధింపులు తగ్గలేదు. కాగా, అత్తింట్లో పొయ్యిపై పాలు వేడి చేసి మరిగించే సమయంలో పాలు విరిగిపోయాయి. దీంతో ఆగ్రహానికి గురైన భర్త, అత్త, ఆడపడుచు, మరిది కలిసి ఆమెపై మెటల్ పైపుతో విచక్షణారహితంగా చితకబాది, ఇంట్లోనే మూడ్రోజుల పాటు నిర్బంధించారు. ఒళ్లంతా గాయాలతో కమిలిపోయింది. మీ కూతురు చనిపోయిందంటూ ఆమె పుట్టింటి వారికి ఫోన్ చేసి చెప్పారు. అపస్మారకస్థితిలో చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న కుమార్తెను చూసిన తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదించారు. అత్తింటివారి దాడిలో తీవ్రంగా గాయపడిన బాధితురాలిని చికిత్స నిమిత్తం అమీర్‌పేటలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు మధురానగర్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

హీనా వీపు పై పైపుతో కొట్టిన గాయాలు

మత్తులో డ్రైవింగ్.. ఇద్దరికి గాయాలు

ఒకరి పరిస్థితి విషమం..

సైదాబాద్, మే 29: మద్యం మత్తులో కారును అతివేగంతో నడిపి.. ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టాడు. ద్విచక్ర వాహనదారుడికి గాయాలయ్యాయి. తప్పించుకునే క్రమంలో అదే వేగంతో కారులో ముందుకు దూసుకెళ్లి మరో మహిళను ఢీకొట్టాడు. ఆమెకు కూడా గాయాలయ్యాయి. ఈ ఘటన బుధవారం సైదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసుల, స్థానికుల కథనం ప్రకారం.. కొత్తపేట హుడా కాంప్లెక్స్‌కు చెందిన బానోతు ధర్మనాయక్ (25) బుధవారం తన తండ్రి బానోతు కిషన్ నాయక్‌ను సైదాబాద్ కాలనీలో దింపి, తిరిగి బైక్‌పై ఇంటికి వెళ్తున్నాడు. సైదాబాద్ ఎస్బీ హెచ్ బ్యాంక్ కాలనీ కమాన్ వద్దకు రాగానే.. కాలనీలో నుంచి దూసుకొచ్చిన కారు ఢీకొట్టింది. కారు డ్రైవింగ్ చేస్తున్న లక్ష్మీనగర్ కాలనీకి చెందిన ప్రణయ్‌కుమార్ రెడ్డి మద్యం మత్తులో ఉన్నట్టు గుర్తించారు. ఈ ప్రమాదంలో ధర్మనాయక్ తలకు, కుడి కాలుకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదాన్ని గమనించిన స్థానికులు ఘటనా స్థలానికి వచ్చే సరికి కారును ఆపకుండా వెళ్లే ప్రయత్నంలో వాకింగ్ చేసి ఇంటికి వెళ్తున్న శ్రీలక్ష్మిని ఢీ కొట్టాడు. దీంతో ఆమె చేతికి, కాళ్లకు గాయాలు కావడంతో అక్కడి నుంచి కారుతో పారిపోయాడు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని.. కారు ప్రమాదంలో గాయపడ్డ ధర్మనాయక్‌ను చికిత్స నిమిత్తం కొత్తపేటలో ఓజోన్ దవాఖానకు 108 అంబులెన్స్‌లో తరలించారు. తలకు బలమైన గాయాలు కావడంతో అతడి పరిస్థితి విషమంగా ఉన్నదని వైద్యులు చెప్పినట్టు బాధితుడి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. నిర్లక్ష్యంగా కారు డ్రైవింగ్ చేసి రెండు ప్రమాదాలు చేసిన ప్రణయ్‌కుమార్ రెడ్డిని అరెస్టు చేసి, కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సైదాబాద్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పోలీసులు స్వాధీనం చేసుకున్న కారు

టిప్పర్, స్కూటీ ఢీకొని..

మున్సిపల్ ఉద్యోగికి గాయాలు

కేసు నమోదు చేసిన జవహర్‌నగర్ పోలీసులు

జవహర్‌నగర్, మే 29: మున్సిపల్ కార్పొరేషన్‌లో బిల్ కలెక్టర్ (ఔట్ సోర్సింగ్)గా విధులు నిర్వహిస్తున్న రవి బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో చేయి కోల్పోయాడు. మరో వ్యక్తికి కూడా గాయాలయ్యాయి. వీరిద్దరిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. జవహర్‌నగర్ పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. రోజు వారీ మాదిరిగానే రవి బుధవారం కూడా జవహర్‌నగర్ మున్సిపల్ కార్యాలయం డబ్బులను కలెక్టరేట్‌లోని బ్యాంకులో జమ చేసేందుకు ద్విచక్ర వాహనంపై బయలుదేరాడు. రవి వెంట నరేశ్ కూడా ఉన్నాడు. పనులు పూర్తి చేసుకొని జవహర్‌నగర్‌కు తిరుగు ప్రయాణంలో మల్కారం సమీపంలోకి రాగానే.. వేగంగా వచ్చిన టిప్పర్ అదుపుతప్పి స్కూటీని ఢీకొట్టింది. ఈ క్రమంలో రవి కింది పడిపోవడంతో చేతిపై నుంచి టిప్పర్ వెళ్లి చెయ్యి పూర్తిగా కోల్పోయాడు. నరేశ్ తల, నోటికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిద్దరిని చికిత్స నిమిత్తం ఆస్పత్రిలో చేర్పించారు. మెరుగైన చికిత్స కోసం రవిని సికింద్రాబాద్‌లోని యశోద ఆస్పత్రికి తరలించారు. రవి ప్రమాదానికి గురికావడంతో అతడి కుటుంబసభ్యుల రోదనలు మిన్నంటాయి. తోటి ఉద్యోగులు కన్నీరు పెట్టుకున్నారు. రవి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని మున్సిపల్ ఉద్యోగులు కోరారు. మున్సిపల్ కమిషనర్ తాజ్‌మోహన్‌రెడ్డి జవహర్‌నగర్ పీఎస్‌లో ఈ ఘటనపై ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

12 ఏండ్లుగా అదే పని..

తాళాలు పగులగొట్టి ఇండ్లల్లో చోరీ

నాలుగు సార్లు పీడీ ప్రయోగించినా మార్చురాని వైనం

సిటీబ్యూరో, మే 29 (నమస్తే తెలంగాణ): ఇంటి తాళాలు పగులగొట్టి దొంగతనాలకు పాల్పడుతున్న పాత నేరస్తుడితో పాటు దొంగిలించిన సొమ్మును కొనుగోలు చేస్తున్న మరో పాత నేరస్తుడిని సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్‌ఫోర్స్ డీసీపీ రష్మీపెరుమాళ్ కథనం ప్రకారం.. నాగర్‌కర్నూల్‌కు చెందిన రత్లావత్ శంకర్ నాయక్ అలియాస్ రాజేశ్ రెడ్డి 12 ఏండ్లుగా ఇండ్లల్లో దొంగతనాలు చేస్తూ పోలీసులకు పట్టుబడుతూ వస్తున్నాడు. అతడిపై నాలుగు సార్లు పీడీ యాక్టు ప్రయోగించినా.. నేరబుద్ధిని మాత్రం మార్చుకోలేదు. ఇటీవల జైలు నుంచి బయటకు వచ్చిన అతడు రాచకొండ, సైబరాబాద్, మహబూబ్‌నగర్, వనపర్తి ప్రాంతాల్లో దొంగతనాలు చేశాడు. తక్కువ కాలంలోనే 8 ఇండ్ల తాళాలు పగలగొట్టి చోరీలకు పాల్పడ్డాడు. విశ్వసనీయ సమాచారంతో సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ బృందం ప్రధాన నిందితుడైన రత్లావత్ శంకర్ నాయక్‌ను అరెస్టు చేసింది. దొంగిలించిన సొమ్మును మరో పాత నేరస్తుడైన బంద్రవల్లి రాకేశ్ అలియాస్ రాఖీ ద్వారా ఇతరులకు విక్రయిస్తున్నట్లు గుర్తించిన పోలీసులు అతడిని కూడా అరెస్టు చేశారు. ఇద్దరి నుంచి రూ. 6.7లక్షల విలువైన 80 గ్రాముల బంగారం, 25 గ్రాముల వెండి, ఒక బైక్, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

ఆయుర్వేదమంటూ పనిచేయని మందులిస్తూ..

వెంగళరావునగర్, మే 29: ఆయుర్వేద వైద్యం పేరిట అమాయకులను నమ్మించి డబ్బు, బంగారాన్ని దోచుకుంటున్న నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం.. కర్ణాటకకు చెందిన రవిశెట్టి (42), పుణెకు చెందిన సాగర్ రాజు పర్వార్(38) వెన్నెముక వ్యాధికి ఆయుర్వేదంలో మంచి చికిత్స ఉన్నదని చెప్పారు. బాధితుడు సచిన్ గుప్తా నుంచి రూ.3లక్షల 80,814 నగదుతో పాటు బంగారు బిస్కెట్‌ను కూడా తీసుకున్నారు. పనిచేయని మందులతో మోసగించారు. దీంతో బాధితుడు సచిన్ గుప్తా పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నిందితులిద్దరిని బుధవారం అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు.

నకిలీ పాస్‌పోర్టు కేసులో కస్టడీ

నాంపల్లి కోర్టులు, మే 29(నమస్తే తెలంగాణ) : నకిలీ పాస్‌పోర్టు కేసులో మద్రాసు హైకోర్టు ఎదురుగా ఉన్న మ్యాట్ ఎంటర్‌ప్రైజెస్‌లో సేల్స్ అడ్మిన్‌గా పనిచేస్తున్న ప్రియ ధర్మలింగం అనే మహిళలను 2 రోజుల సీఐడీ కస్టడీకి అనుమతిస్తూ బుధవారం కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. పోలీసులు ఈ కేసులో ఆమెను 27వ నిందితురాలిగా ఎఫ్ఐఆర్‌లో నమోదు చేశారు. గురువారం ఉదయం 11 గంటలకు ఆమెను చంచల్‌గూడ మహిళా జైలు నుంచి సీఐడీ కార్యాలయానికి తరలిస్తారు. 31న విచారణ పూర్తి చేసిన తర్వాత ఉస్మానియా ఆస్పత్రికి తీసుకువెళ్తారు. అక్కడ ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉదయం 11 గంటల లోపు 6వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు ఎదుట నిందితురాలిని హాజరుపర్చాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఆమె తరపు న్యాయవాది సమక్షంలో విచారించాలని, ఎలాంటి ఒత్తిడికి ఆమెను గురి చేయరాదని న్యాయస్థానం ఆదేశించింది.

ఆన్‌లైన్‌లో ఉద్యోగం పేరుతో బురిడీ

బంజారాహిల్స్, మే 29: ఆన్‌లైన్‌లో ఇచ్చే టాస్కులు పూర్తి చేసి, ఇంట్లో ఉండి డబ్బులు సంపాదించవచ్చంటూ నమ్మించిన సైబర్ నేరగాళ్లు మోసం చేశారు. ఈ ఘటన బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్ రోడ్ నం.11లో నివాసముంటున్న వాసగిరి నాగరవి కిరణ్ పార్ట్‌టైమ్ జాబ్ కోసం చూస్తున్నాడు. ఇటీవల అతడి వాట్సాప్ నంబర్‌కు ఓ మెసేజ్ వచ్చింది. గ్రాబ్ జాబ్ అనే సంస్థలో ఉద్యోగం ఉన్నదని చెప్పి, అన్ని వివరాలను సేకరించారు. సంస్థ ఇచ్చే టాస్కులను పూర్తి చేస్తుంటే డబ్బులు ఇస్తామని నమ్మబలికారు. కొన్నాళ్లపాటు కొన్ని టాస్కులను అప్పగించి, డబ్బులు పంపించారు. ఆ తర్వాత మరిన్ని టాస్కులంటూ రూ.44,241 ఫోన్‌పే ద్వారా తీసుకున్నారు. డబ్బులు తీసుకున్న తర్వాత టాస్కులు ఇవ్వకపోవడంతో పాటు అకౌంట్ బ్లాక్ చేశారు. మోసపోయినట్లు గుర్తించిన బాధితుడు బుధవారం బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు చీటింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఎక్స్‌టెన్షన్ బాక్స్ రిపేర్ చేస్తుండగా..

దుండిగల్, మే 29: ఇంట్లో ఉన్న విద్యుత్ ఎక్స్‌టెన్షన్ బాక్స్‌ను రిపేర్‌చేస్తూ ఓ వ్యక్తి కరెంట్ షాక్‌కు గురై మృతి చెందాడు. ఈ ఘటన సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. మేడ్చల్‌లోని మీనాక్షిపేటకు చెందిన శ్రీనివాస్(44) కుటుంబంతో కలిసి సూరారంలోని విశ్వకర్మకాలనీలో ఉంటున్నాడు .కారు డ్రైవర్‌గా పనిచేస్తున్న శ్రీనివాస్ మంగళవారం రాత్రి తన ఇంట్లో ఉన్న విద్యుత్ ఎక్స్‌టెన్షన్ బాక్స్‌ను రిపేర్ చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్‌కు గురయ్యాడు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం సమీపంలోని మల్లారెడ్డి వైద్యశాలకు తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే శ్రీనివాస్ మృతి చెందినట్లు నిర్ధారించారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పార్క్ చేస్తున్న బైకులు చోరీ

22 బైక్‌లను స్వాధీనం చేసుకున్న పోలీసులు

వివరాలను వెల్లడిస్తున్న ఏసీపీ హనుమంత రావు, ఇన్‌స్పెక్టర్ క్రాంతికుమార్

జగద్గిరిగుట్ట, మే 29 : బైక్ చోరీలకు పాల్పడుతున్న నిందితుడిని జగద్గిరిగుట్ట పోలీసులు అరెస్టు చేశారు. బుధవారం పీఎస్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో బాలానగర్ ఏసీపీ హనుమంతరావు, ఇన్‌స్పెక్టర్ క్రాంతికుమార్ వివరాలను వెల్లడించారు. సూరారం కాలనీ సమీపంలోని కృష్ణానగర్ నివాసి ఆనందరెడ్డి(28) జులాయిగా తిరుగుతూ ఇంటి వద్దే ఉంటున్నాడు. కొంతకాలంగా వైన్ షాపుల వద్ద పార్క్ చేసిన బైకులను చోరీ చేస్తున్నాడు. జగద్గిరిగుట్ట, బాచుపల్లి, రామచంద్రాపురం, మేడ్చల్, పేట్‌బషీరాబాద్ ఠాణాల పరిధిలో చోరీలు చేశాడు. సంగారెడ్డి, రాచకొండ, మెదక్ పరిధిలోని చౌటుప్పల్, శామీర్‌పేట, తూప్రాన్, గజ్వేల్, బొల్లారం, సంగారెడ్డిలో కూడా దొంగతనాలకు పాల్పడ్డాడు. నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు.. అతడి వద్ద నుంచి 22 బైకులు, ఒక ఆటో స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు నిందితుడిని రిమాండ్‌కు తరలించారు.

పెండ్లికి నిరాకరించడంతో..

జీడిమెట్ల, మే 29: ప్రేమించమని వెంట పడ్డాడు.. తీరా ప్రేమించాక పెండ్లి చేసుకోనని ముఖం చాటేశాడు. మనస్తాపానికి గురైన ఓ యువతి సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. జీడిమెట్ల ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రావు కథనం ప్రకారం.. షాపూర్‌నగర్‌లోని ఎన్ఎల్‌బీనగర్‌కు చెందిన అఖిల(22) ప్రైవేటు ఉద్యోగి. అదే ప్రాంతానికి చెందిన అఖిల్ సాయిగౌడ్ గత ఎనిమిదేండ్లుగా అఖిల వెంట పడ్డాడు. తనను ప్రేమించకపోతే చనిపోతానంటూ బెదిరించాడు. అతడి ప్రేమను కాదనలేకపోయి అంగీకరించింది. వీరిద్దరికీ పెండ్లి చేసేందుకు పెద్దలు కూడా నిర్ణయించారు. కాని, అఖిల్ సాయిగౌడ్ పెండ్లికి నిరాకరించడంతో ఆమె మానసిక వేదనకు గురైంది. బుధవారం రాత్రి సూసైడ్ నోట్ రాసి.. ఇంట్లో ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు అఖిల్ సాయి గౌడ్‌పై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PEST CONTROL

★చెదలు, బొద్దింకలు నివారణ. న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227.
NT-334110

PACKERS & MOVERS

★ Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927.
NT-334207

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739.
NT-328144

INSURANCE ADVISOR

★ Health Insurance Advisor: 1) Without Investment, 2) Training and Support, 3) Additional Income, 4) Financial Freedom, 5) Life Time Income, 6) No Target - No Limit, 7) Part or Full Time. Dont' Disturb Current Job / Business / Study. For more details: 9866430054.
NT-334107

OLD AGE HOME

★వృద్ధులు & భార్యాభర్తలు A/c & N/C అటాచ్డ్ బాత్‌రూం, మేడిపల్లి/ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు, ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి, 24/7 మెడికల్ సర్వీస్. Ph: 7981467036, 9391039990, 9515474083.
NT-327838

TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: 07/07 - అమరనాథ్ + నవదేవి యాత్ర; ★20/09 - చార్‌ధామ్ యాత్ర; ★కార్తీకం 06/11 - కాశీ యాత్ర @ 9908844377.
NT-334106

RENT OR LEASE

★Office Area: 1200 Sft. Cabins, 2 Meeting Room 1, (10 Seating Capacity) Staff Seating open area, (7 Seating Capacity) Furniture included. Cabin Tables and Chairs, Meeting Table and Chairs, Staff 'Working Station and Chairs Electronic Equipment: 3 Air Conditioners Washrooms: 2 Floor: Ground Floor Area: Street No. 15, Himayatnagar. Contract No. 9290862314.
NT-333503

PLOT FOR SALE

★VIJ హైవేకు చౌటుప్పల్ మున్సిపాలిటీలో 50 ఎకరాల HMDA & RERA ప్లాట్లు కలవు & ఇబ్రహీంపట్నం టౌన్‌కి దగ్గరలో BDL కంపెనీ ప్రక్కన 100 ఫీట్స్ రోడ్‌కు ప్లాట్లు కలవు. Ph: 9989032598.
NT-333858

★6,50,000/- రూ.లకే 242 చ॥గ॥ 2 గుంటల ఫామ్ ల్యాండ్. పండ్లచెట్లు, కూరగాయలు, ఆకుకూరల పెంపకం. 5 సం॥ Maintenance Free. యాదాద్రి టెంపుల్ @ ఆలేరు టౌన్. 9010155585, 9912155585.
NT-327644

★కే॥ 9 లక్షలకే DTCP అప్రూవ్డ్ ప్లాట్లు నియర్ వంగపల్లి/బీబీనగర్ & ఘటకేసర్ HMDA ప్లాట్లు కలవు. మీ పిల్లల భవిష్యత్తుకై ఇప్పుడే కాల్ చేయండి. 9666703666.
NT-320393

★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఔట్‌లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రెస్టుతో 40 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027.
NT-327828

రెసిడెన్షియల్ ప్లాట్లు

★నియర్ యాదగిరిగుట్ట తక్కువ ధరలో రెసిడెన్షియల్ ప్లాట్స్ కలవు. క్లియర్ టైటిల్, ఫ్రీ రిజిస్ట్రేషన్, 40x30 రోడ్. సంప్ర: 6309771255.
NT-320394

LAND FOR SALE

★శ్రీశైలం హైవేలో 12 ఎకరాలు DTCP లేఅవుట్ LP No. వచ్చింది మార్కెటింగ్‌కు ఇవ్వబడును. అడ్వాన్స్ రూ॥లు కంపల్సరీ ఉంటుంది. 9177619716.
NT-328341

HOUSES AND FLATS

★Independent House for Sale at Banjara Hills, Gated Com. Flat for Sale and Rent at Banjara Hills. 9000755155.
NT-327640

WANTED

jobs Apply Now!

★డ్రైవర్ అవసరం! హైదరాబాద్‌లో ఎవరెస్ట్ ఫ్లిట్ CNG కార్ డ్రైవ్ చేయండి మరియు నెలకు Rs. 25,000* సంపాదించండి!! +91 9324912075 కి కాల్ చేయండి.
NT-016

★రక్షణ సెక్యూరిటీ ఆఫీస్‌లో పని చేయుటకు టెలికాలర్ కావలెను. కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న వారికి ప్రాధాన్యత. 8500199996.
NT-334139

★స్త్రీ/పు॥లు సెక్యూరిటీ గార్డ్, ASO, Qly: 10th-డిగ్రీ, 8 గంటలు. జీతం: 25 to 35 వేలు, Ex సర్వీస్‌మెన్ 8 గంటలు, జీతం: 30 వేలు, హౌస్‌కీపింగ్ 12 వేలు-15 వేలు. All ఏరియాస్. Ph: 9030121804.
NT-311995

★L.B.నగర్ ప్రముఖ రియల్ ఎస్టేట్ ఆఫీస్ నందు లేడీ రిసెప్షనిస్ట్, లేడీ టెలికాలర్లు, మార్కెటింగ్ టీం లీడర్లు కావలెను. మంచి జీతం + కమీషన్ ఇవ్వబడును. Ph: 9440499532 / 8096403602.
NT-327629

WANTED

★రియల్ ఎస్టేట్ సంస్థ కొరకు సొంత కారు ఉండి, మా కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు అనుభవము కల్గిన వారికి ఇదే మా ఆహ్వానం. సంప్రదించండి: 7981217883.
NT-339501

★అర్జెంట్‌గా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ & ITI మెకానిక్స్ కావలెను. మంచి జీతం, వసతి సౌకర్యం కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.
NT-339514-All

CHANGE OF NAME

★I, INDUPALLI RAJANI, W/o. (Late) Indupalli Jayaraju, R/o. H.No. 7-3-18-89, Second Floor, Road No. 5, Sagar Enclave, Bairamalguda, Hyd., T.S-500 079. Change My Name from KALAPALA RAJANI DEVI, D/o. Kalapala Prasad to INDUPALLI RAJANI, W/o. (Late) Indupalli Jayaraju for all purposes.
NT-333864

★I, KALWAKOLU MADHUSUDHAN REDDY, S/o. Late K.Krishna Reddy, R/o. P.No. 315, F.No. 102, Agriculture Colony, Hastinapuram, Saroornagar, Ranga Reddy District, Telangana-500 079. Changed My Name as "KALVAKOLU MADHUSUDHAN REDDY".
NT-334127

★BUDAGAJANGAM ROJA, W/o. Budagajangam Dasthappa, Age: 27 yrs., Occ: Housewife, R/o. H.No. 5-5-7/2, Sangeeth Nagar, Kukatpally, Dist., TS-500 072. Incorrect Name B ROJA B DANESH. Correct Name BUDAGAJANGAM ROJA, W/o. Budagajangam Dasthappa.
NT-333502

★I, SAROJINI CHANDANA, W/o. Kota Phani Kiran, D/o. Late I.V. Jagadish, Age: 31 yrs., Occ: Pvt. Employee, R/o. Flat No. 303, Block-B, The Art Apts., Bandlaguda Jagir, Rajendranagar Mandal, Hyd. SAROJINI CHANDANA to KOTA CHANDANA for all Record purpose.
NT-333502

★I, FAHEEMUNNISA BEGUM, R/o. 14-1-129/262/A, Padmavathi Nagar, Allapur, Hyd-18, T.S. Changed My Name as FAHEEMUNNISA, W/o. Jaweed Iqbal.
NT-327651

★I, VALLAMALLA ALEXANDER, S/o. Venkataiah, R/o. H.No. 16-11-310/2/2, Flat No. 202, Saleem Nagar, Moosarambagh, Malakpet, Hyderabad, Telangana, have Changed My Daughter's Name from SHERLYN JESSICA VALLAMALLA to DAISY DANIEL VALLAMALLA
NT-327719

LOST

★I, GANTA SRINIVAS, S/o. Late Ganta Galaiah, R/o. H.No. 1-3-1025/7/10, Kawadiguda, SBI Colony, Hyd-500 080, TS. I Lost My Original Passport bearing No. H2249806, while taking Xerox from Near My home at Sai Baba Common Xerox Centre at Gandhi Nagar, Hyderabad. If found, pls. Contact me: 7842213333.
NT-334217

★I, B.OBULREDDY, S/o. Obulareddy, R/o. Nizampet, have Lost My Sale Deed No. 2477/1993 at Miyapur to BHEL, while travelling. If found any pls. Call. Ph: 9160627554.
NT-327840

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... ఇవి "నమస్తే తెలంగాణ" ఆఫీస్‌లో స్వీకరించ ఇవ్వగలరు.

4 లైన్లకు రూ.400/- (5% GST కలుపుకుని) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు "నమస్తే తెలంగాణ" ప్రధాన కార్యాలయం, 40-5-1/1, 2 & 3, Krishnanagar, Rd. No. 15, Banjara Hills, Hyderabad-34 Cell: 9848077857

చర్లపల్లి, పోచారం : 9182777202 | అమీర్‌పేట్, పెద్దపల్లి : 9182